మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :92 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 29-08-2024 పేజీలు :4 వెల : 2రూ




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: హైదరాబాద్ మహానగరంలో హైడ్రా కూల్చివేతలపై రాజకీయ ప్రకంపనలు రేగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఎప్పటికీ వెనక్కి తగ్గదని ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తన మొదటి ప్రాధాన్యత చెరువులను కాపాడటమేనని, పార్టీలతో సంబంధం లేదని చెప్పారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. " ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదు" అని హెచ్చరించారు. హైడ్రా హైదరాబాద్‌కు మాత్రమే ఇప్పటివరకు పరిమితం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు నాళాలపై కూల్చివేతలకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. నిబంధనలు పాటించని భవనాలను కూల్చివేస్తాం. తొలి కూల్చవేత మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లం రాజు నుంచి. కేటీఆర్ ఫామ్ హౌస్‌కి అనుమతి సర్పంచి నుంచి తీసుకున్నాం అని అంటున్నారు. సర్పంచ్ ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరు. ప్రజా ప్రయోజనాల కోసమే కూల్చివేతలు జరుగుతున్నాయి. గత పదేళ్లలో చెరువులను, నాలాలను కబ్జా చేసి కట్టినందుకు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి కేసీఆర్ సస్పెండ్ చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు.

## బోనస్ చెల్లిస్తామన్న మాటను బోగస్ చేశారు..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఆహార పంటల బదులు పప్పుధాన్యాల సాగుతో మెరుగైన లాభాలు సాధించ వచ్చున్న రైతుల ఆశలు అడియాశలు చేసేలా మీ ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది క్వింటా పెసరకు మద్దతు ధర రూ. 8,682 ప్రకటించినప్పటికీ ఆ ధరకు ఎవరూ కొనుగోలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో వ్యవసాయ మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు పంటను క్వింటా రూ.6,000 నుంచి రూ.6,500 మధ్యనే రైతులు విక్రయిన్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ప్రైవేటు వ్యాపారులు ఆడిందే ఆటగా మారటంతో రైతులు క్వింటాకు రూ.2,500 పైగా నష్టపోతున్నారన్నారు. ఈ సంవత్సరం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీష్ రావు తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం ప్రదర్శించడం పెసర పంట రైతులకు శాపంగా మారిందన్నారు. కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించే పరిస్థితి లేదని ఖమ్మం, మహబూబాబాద్, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, నారాయణ పేట, సూర్యపేట తదితర జిల్లాల రైతులు తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ఇప్పటికే రుణమాఫీ, రైతు బంధును అటకెక్కించిన మీ ప్రభుత్వం మద్దతు ధరకు అదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తామన్న మాటను బోగస్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2లో

## రంగనాథ్‌కి స్పీడెక్కువ..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో హైడ్రా ప్రకంపనలు కొనసాగుతున్నాయి.. జూన్ 27నుంచి తెలంగాణలో హైడ్రా సంస్థ ఆక్రమణల తొలగింపు చేపట్టింది. ఇప్పటిదాకా 43ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ ఆపరేషన్‌లో హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ క్రమంలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. తమకు ఓవైసీ అయినా.. మల్లారెడ్డి అయినా ఒక్కటేనని పేర్కొన్నారు. ఈ తరుణంలోనే.. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హైడ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా అంటే ఒక భయానకమైన పేరంటూ కూనంనేని పేర్కొన్నారు. జనం గుండెల్లో దడ పుట్టించేలా ఉందన్నారు. హైడ్రా అంటే ఎంటర్ ది డ్రాగన్ అనే పదం విన్నాం.. అలాంటి పేరుతో ప్రభుత్వం రంగంలోకి దిగింది.. హైడ్రా అంటే జనాలకు దడపుడుతోంది.. నిర్దిష్టమైన ప్రణాళికతో ఉపయోగించకపోతే.. హైడ్రా నిజంగానే డ్రాగన్ అవుతుందంటూ కూనంనేని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురించి కూడా కూనంనేని మాట్లాడారు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురించి తనకు తెలుసని.. రంగనాథ్‌కి స్పీడ్ ఎక్కువంటూ పేర్కొన్నారు. అత్యుత్సాహం కూడా కొన్నిసార్లు ఇబ్బందే అవుతుందని.. సామాన్యుల ఇళ్లు కూలుస్తున్నారని ఆవేదని వ్యక్తంచేశారు. పెద్దవాళ్ల విషయంలోనూ అలాగే వ్యవహరించాలంటూ కూనంనేని సాంబశివరావు సూచించారు. అప్పట్లో వీటికి పర్మిషన్ ఇచ్చిన వారిలో అధికారులు, మంత్రులు కూడా ఉంటారని.. వారందరినీ బయటకు తీయాలని కూనంనేని డిమాండ్ చేశారు.. పేద వాళ్లు, సమాన్యుల ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దంటూ సూచించారు.

## తెలంగాణ తల్లి దొరల కోటలో బందీకావొద్దు




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఇవాళ సెక్రటేరియెట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ భవన ప్రధాన ద్వారం సమీపంలో విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే నేడు భూమి పూజ సైతం నిర్వహించింది. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభిస్తామని ఇప్పటికే రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా విగ్రహం ఏర్పాటుకు ఇవాళ రేవంత్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఇవాళ శుభ దినమని పేర్కొన్నారు. పదేళ్ల నుంచి తెలంగాణ తల్లి తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. 2004 కరీంనగర్‌లో తమ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ మాట ఇచ్చారని.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తరువాత అనేక రకాలుగా వెనుక బడ్డారన్నారు. తెలంగాణ తల్లిని వెనక్కి నెట్టి వారే సర్వం అన్నట్లు గత పాలకులు వ్యవహరించారన్నారు. ముళ్ళ కంచె ఏర్పాటు చేసుకొని రాజ భోగం అనుభవించారన్నారు. అది ఒకప్పుడు ఘడీల భవనమని.. ఇప్పుడు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవనమని పేర్కొన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రి , మంత్రులు ఎవరూ అందుబాటులో లేరని.. అసలు సచివాలయంలోకి సామాన్యులకు ఎంట్రీయే లేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వేల కోట్లు ఖర్చు చేసి సచివాలయం నిర్మించిన వాళ్లకు కోటి రూపాయలు పెట్టి తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేకపాయారని రేవంత్ విమర్శించారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదురుగా పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సచివాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో 2లో

## ప్రజాక్షేత్రంలో ఇంకా బలంగా పని చేస్తా..



**నమస్తే హైదరాబాద్ :** బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఆమెకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవితపై పార్టీ శ్రేణులు పూలవర్షం కురిపించాయి. బోకేలు ఇచ్చేందుకు కార్యకర్తలు, అభిమానులు పోటీపడ్డారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన వారిని చూసిన కవిత పిడికిలి బిగించి జై తెలంగాణ అంటూ నినదిస్తూ.. పార్టీ శ్రేణులకు అభివాదం చేశారు. అనంతరం భారీ కార్ల ర్యాలీతో సాయంత్రం జూబ్లీహిల్స్‌ని నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తుందని చెప్పారు. తాను ఎలాంటి తప్పు చేయలేదన్నారు. తాను కడిగిన ముత్యంలా 2లో

## ఏపీ, తెలంగాణకు కొత్త స్మార్ట్ సిటీలు.. కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు



**నమస్తే హైదరాబాద్ :** నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎన్ఐసీడీపీ) కింద 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం లభించింది. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. యూపీలోని ఆగ్రా, ప్రయాగ్‌రాజ్‌తో పాటు బీహార్‌లోని గయా జిల్లా కూడా ఈ ప్రాజెక్టులో చేరింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వం రూ.28,602 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 10 లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. అయితే ఈ కారిడార్లను ఏపీలోని ఓర్వకల్లు-కొప్పర్తి, తెలంగాణలోని జహీరాబాద్, రాజస్థాన్‌లోని జోధ్‌పుర్-పాలి, ఉత్తరాఖండ్‌లోని ఖుర్పియా, పంజాబ్‌లోని రాజ్‌పురా-పాటియాలా, మహారాష్ట్రలోని దిఘి, కేరళలోని పాలక్కడ్, యూపీలోని ఆగ్రా-ప్రయాగ్‌రాజ్, బిహార్‌లోని గయలో ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు. 2లో

# బోనస్ చెల్లిస్తామన్న మాటను బోగస్ చేశారు..

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు మంగళం పాడారని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అదే తీరుగా ఇప్పుడు మద్దతు ధర ప్రకారం పంటలు కొనుగోలు చేసే బాధ్యతను విస్మరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలు పండించడం, పండించిన పంటలను విక్రయించుకోవడం రైతన్నకు కత్తిమీద సాముగా మారిందన్నారు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను వీడాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా పెసర కొనుగోలు కేంద్రాలు, జిల్లాల్లో తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. రైతులు నష్టపోకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు.

## ప్రజాక్షేత్రంలో ఇంకా బలంగా పని చేస్తా..

అపవాదుల నుంచి బయటపడతానన్న కవిత.. నిజం కోసం పోరాటం చేస్తూనే ఉంటానన్నారు. ప్రజాక్షేత్రంలో ఇంకా బలంగా పనిచేస్తామన్నారు. ఇంటికి చేరుకున్న కవితకు నివాసంలో తల్లి శోభ, కేటీఆర్ సతీమణి శైలిమతో పాటు ఇతర కుటుంబీకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సోదరుడు కేటీఆర్‌కు కవిత రాఖీ కట్టారు. అలాగే, కుటుంబీకులను ఆలింగనం చేసుకొని.. తల్లి శోభమ్మ పాదాలకు నమస్కరించారు. రేపు ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌కు చేరుకొని కేసీఆర్‌తో భేటీ అవుతారు.

## తెలంగాణ తల్లి దొరల కోటలో బందీకావొద్దు

కొంతమంది తమ కోసం ఆపారన్నారు. తెలంగాణ తల్లి అంటే దర్పం, పోరాట పటిమకు స్ఫూర్తి అని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ తల్లి దొరల కోటలో బందీ కావొద్దన్నారు.

## ఏపీ, తెలంగాణకు కొత్త స్మార్ట్ సిటీలు.. కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు

ఈ కారిడార్ల ఏర్పాటుతో 10 లక్షల మందికి నేరుగా ఉద్యోగాల కల్పన లభించనున్నట్లు, అలాగే మరో 30 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభించనుందని మంత్రి తెలిపారు. ఈ కారిడార్లు దాదాపు రూ. 1.52 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయన్నారు. కేబినెట్‌లో తెలంగాణకు స్మార్ట్‌సిటీని ఏర్పాటు చేయడంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.ఇక కడప జిల్లా కొప్పర్తి లో పారిశ్రామిక హబ్ కింద 2,596 ఎకరాలను అభివృద్ధి చేస్తామని, దీని కోసం రూ. 2,137కోట్లను ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ హబ్ ఏర్పాటు వల్ల సుమారు 54 వేల మందికి ఉపాధి లభించనుందన్నారు. అలాగే కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 2,621 ఎకరాల్లో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటుకు రూ. 2,786కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా 45వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## ఘట్కేసర్ గురుకుల పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి 10 లక్షలు విరాళంగా ఇచ్చిన రాజు



ఘట్కేసర్ ఆగస్టు 28 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గురుకుల పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కొరకు ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ విజ్ఞప్తి మేరకు డైనో కంపెనీ యజమాని రాజు విరాళంగా పది లక్షల రూపాయలతో సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా ఇవ్వడం జరిగింది, 28 ఆగస్టుకి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే శ్రీ మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ముల్లి పావని జంగయ్య యాదవ్, డైనో కంపెనీ యజమాని రాజు పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గురుకులు కళాశాలకు 10 లక్షల రూపాయలు విరాళంగా అందజేసిన డైనో కంపెనీ యజమాని రాజుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్, కదు పోల్ల మల్లేష్, కుతాడి రవీందర్,ఎన్ఎఫ్సీ నగర్ మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరి,ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ నాగరాజ్, మైనార్టీ అధ్యక్షుడు ఫారుక్ , డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, కొంతం రామ్ రెడ్డి గారు, మాజీ రైతు సమన్యాసమితి అధ్యక్షులు కొంతం అంజి రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, మాజీ వార్డ్ నెంబర్, మామిళ్ళ చిత్తారి, మీసాల సుధాకర్, ఈడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షులుకేశవపట్నం ఆంజనేయులు పంతులు, కార్యదర్శి శశిధరన్, నర్సింగ్ రావు, అబ్బసాని పొన్నయ్య, రాజబోయిన రామచందర్ యాదవ్, బాలరాజు బొక్క సుధాకర్ రెడ్డి, సల్లూరి నర్సింగరావు, భూషణం చారి, మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖయ్యూం , సారా శ్రీనివాస్ గౌడ్, శివరాత్రి సురేష్,ఫాయీమ్,వెంకటేష్, మేకల సునీల్, శివ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ బహుకరించిన పూర్వ విద్యార్థులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 28 తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల 1989-1999 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు మైక్ సెట్ ను బహుకరణ చేశారు. ఇటీవల జరిగినటువంటి పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుమ్మడవెల్లి శ్రవణ్ కుమార్ గారు పూర్వ విద్యార్థులను పాఠశాలకు మైక్ సెట్ కావాలని కోరగా పూర్వ విద్యార్థులు వెంటనే స్పందించి దాదాపు పదివేల రూపాయల విలువచేసే మైక్ సెట్ ను బుధవారం ప్రధానోపాధ్యాయులు గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లయ్య మరియు పూర్వ విద్యార్థులు బొమ్మగాని రమేష్ ,ముత్యం



రమేష్, కోటా సతీష్, భూక్య రవికుమార్, అన్నేబోయిన రమేష్, అన్నే బోయిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31న మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనకై అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయయండి. మైసాఉపేందర్ మాదిగ



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి ఈ నెల 31వ తేదిన మాదిగలకు దమాషా ప్రకారం 12% రిజర్వేషన్ కాల్పుంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అన్ని రాజకీయ పార్టీ నాయకులు, అన్ని ప్రజా సంఘాల నాయకులు, అన్ని కులసంఘాల నాయకులతో హన్మకొండ జిల్లా కేంద్రంలోని, ఫాతిమా నగర్, బాల వికాస్ కేంద్రంలో అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం ఉన్నది. అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉద్యోగులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయగలరని %వీవూూ% వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ అన్నారు

## అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 28: తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ కు, ప్రాథమిక పాఠశాలలో తరగతి గది నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు సునీత రాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ అండెం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అండెం మహేందర్ రెడ్డి తాను పుట్టి పెరిగిన గ్రామంలోని పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు. ఈ మేరకు ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అండెం ఫౌండేషన్ డైరెక్టర్లు అండెం వెంకట్ రెడ్డి, బద్దం గౌతమ్ రెడ్డి, ఉపాధ్యాయులు సోమయ్య, దేవేందర్, నరేందర్, లక్ష్మి, రేణుక, గ్రామస్తులు కుంట దయాకర్, ఉప్పలయ్య, హరీష్, నారయ్య తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక వరంగల్ నగరం మరింత సుస్థిరాభివృద్ధి సాధించాలి

### - రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి వరంగల్ చారిత్రక వారసత్వ నగరం అని, కాకతీయులు పాలించిన సామ్రాజ్యంగా ఈ నగరానికి ఘనమైన చరిత్ర ఉన్నదని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్







హాలులో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ గీతాలాపన అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాల అధికారులతో సమావేశం జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాకు సంబంధించి విద్య, వైద్య ఆరోగ్య, ఎంజీఎం ఆసుపత్రి, మహిళ, శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్, వ్యవసాయ, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్, ఇతర శాఖలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ చారిత్రక నగరమైన వరంగల్ లో అనేక చారిత్రక దేవాలయాలు ఉన్న ప్రాంతమని పేర్కొన్నారు. చారిత్రక వారసత్వ నగరమైన వరంగల్ మరింత సుస్థిరాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వ్యవసాయ రంగంలోనూ జిల్లా ముందుండాలన్నారు. రైతుల ప్రయోజన నిమిత్తం పీఎం కుసుమ్ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినదని, ఈ పథకం ద్వారా సౌర విద్యుత్తు ను వినియోగించుకొనేలా అధికారులు రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి సాధిస్తుండడం పట్ల తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల అమలు తీరు బాగుందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి చెందడానికి ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఉండడం చాలా సంతోషకరమన్నారు. వరంగల్ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి లో ముందంజలో ఉండడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. నగరంలోని ఆస్పత్రులు ఎంతో పరిశుభ్రంగా ఉన్నాయనే విషయం తెలిసి చాలా సంతోషం కలిగిందన్నారు. చారిత్రక వరంగల్ నగరంలో పర్యటించడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మండలి వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, తీన్మార్ మల్లన్న, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ జిల్లాల వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సీపీ సుధీర్ బాబు ఐపిఎస్

### కళాశాలలను ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా మార్చడానికి విద్యార్థులు కృషి చేయాలి



మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారంలోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల 2024-25 నూతన బ్యాచ్ ఓరియెంటెషన్ కార్యక్రమంలో సీపీ సుధీర్ బాబు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ.. వ విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, తమ భవిష్యత్తు నిర్మాణం కోసం కళాశాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాలలు విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేలా చూసుకోవాలని సూచించారు. విధ్యార్థులు ర్యాగింగ్ వంటి హీనమైన చర్యలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని సూచించారు. విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్ వాడకం, ఈవ్ టీజింగ్, ధూమపానం వంటి దురలవాట్ల మీద పోరాటం చేసేలా ప్రేరణ కల్పించారు. రాచకొండ పోలీసులు, అన్ని విద్యాసంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను సీపీ వివరించారు మరియు ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడడం విద్యార్థుల భవిష్యత్తును పాడుచేసే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు తమ జూనియర్‌లను స్నేహితులుగా భావించి వారికి అండగా ఉండాలని, వారికి సహకరించాలని సీపీ విద్యార్థులకు సూచించారు. నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సీపీ సూచించారు. డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడుచేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు చేస్తున్నామని, ఎంతో మందిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మల్కాజిగిరి చక్రపాణి, పోచారం ఐటీసీ పి.యస్ ఇన్స్పెక్టర్ రాజు, కాలేజీ ప్రిన్సిపాల్ శివా రెడ్డి, సిఇఒ, హెచ్ఓడిలు, 3000 మంది విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు హాజరయ్యారు.

## పోచమ్మ బోనాల వేడుకలలో ఎమ్మెల్యే. నాయిని రాజేందర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి కాజిపేట్ 63 డివిజన్ లోని జూబ్లీ మార్కెట్ వద్ద పోచమ్మ బోనాల పండుగకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఘన స్వాగతం పలికిన పోచమ్మ తల్లి కమిటీ సభ్యులు మరియు 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి వారితోపాటు 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మాజీ కార్పొరేటర్ సుంచి అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అంకుష్ భరత్ తబ్బు ఇన్నారెడ్డి ఎండి పాషా పోగుల రాకేష్ 62 63 47 డివిజన్ ప్రెసిడెంట్లు ఆంజనేయులు సంతోష్ ఎస్ కే అస్గర్ దొంగల కుమార్ యాదవ్ బర్ల రాజ్ కుమార్ ఇప్ప శ్రీకాంత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పి ఓ డబ్ల్యు రాష్ట్ర ఏడవ మహాసభలను జయప్రదం చేయండి

### పి.ఓ.డబ్ల్యూ జిల్లా నాయకురాలు భయం జయమ్మ



నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 28 )ఈనెల 31,సెప్టెంబర్ 1,2 న హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు భయం జయమ్మ పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా మహాసభల కరపత్రం బుధవారం నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా పి.ఓ.డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు భయం జయమ్మ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో మహిళలపై,మహిళా హక్కులపై గతంలో ఎన్నడు లేని విధంగా నిత్యం దాడులు జరుగుతున్నాయని, ఇంటా బయట పని ప్రదేశాలలో, కళాశాలలో, అసమానతలకు, అవమానాలకు, వేధింపులకు , అత్యాచారాలకు, హత్యలకు, ప్రేమ పేరుతో యాసిడ్ దాడులకు,రోజు వందలాది మంది అమాయక మహిళలు బలి అవుతున్నారని, పొట్ట గడవక కన్న బిడ్డలను అమ్ముకునే పరిస్థితి మనదేశంలో నెలకొన్నదని, నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో సాధించుకున్న మహిళా చట్టాలను నిర్వీర్యం చేస్తూ మహిళా వ్యతిరేక చట్టాలను తీసుకొస్తున్నాయని, స్త్రీలను ఇంటి నుండి బయటకు రానీయకుండా హిందూ మతోన్మాదం బ్రాహ్మణ సాంప్రదాయం, రామ జన్మభూమి పేరుతో ఇంటికే పరిమితం చేస్తున్నారని,నేడు సమాజంలో గోవులకు ఇచ్చే విలువ స్త్రీలకు ఇవ్వటం లేదని, ఈనెల తొమ్మిదో తారీఖున కోల్కత్తలో జరిగిన ఘటనలో జూనియర్ డాక్టర్ మౌమిత పదిమంది మానవ మృగాల చేతిలో అతి దారుణంగా అత్యాచారం, హత్యకు గురి అయ్యి 18 రోజులు కావస్తున్న దోషులను ఇంతవరకు శిక్షించలేదని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే దోషులకు శిక్షలు పడే విధంగా కఠినమైన చట్టాలను తీసుకురావాలని, నిర్భయ దిశ లాంటి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, అందుకే నేటి సమాజంలో మహిళలందరూ ఇంటికే పరిమితం కాకుండా సమాజం లో స్త్రీలపై జరుగుతున్న అన్ని రకాల దాడులకు,అఘాయిత్యాలకు, ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని అందులో భాగంగానే ఈనెల 31న హైదరాబాదులో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) తెలంగాణ రాష్ట్ర బహిరంగ సభను, సెప్టెంబర్ ఒకటి రెండు న జరుగు మహాసభలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు నాయకులు వెంకటమ్మ,పద్మ, లక్ష్మి, ఎల్లమ్మ, సూరమ్మ, సురేఖ, జ్యోతి, సుజాత,తదితరులు పాల్గొన్నారు

## గవర్నర్ కి సాదర స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మూడు రోజుల పర్యటన లో భాగంగా ఈరోజు వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ సందర్శనకి రావడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను కొండా మురళీధర్ రావు , గవర్నర్ తో కలిసి వీక్షించారు.ఆ తర్వాత కళాకారులను అభినందించారు...

## ప్రతి పారశాలలో పిల్లల ఆటల పోటీల వల్ల మానసిక ఒత్తిడి గురికాకుండా ఉంటారు



ఘట్కేసర్ 28 ఆగస్టు (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ ఉమ్మడి మండలం, చౌదరిగూడా గ్రామంలో, స్పోర్ట్స్ మీట్ నిర్వాహకులు, సెయింట్ పాల్స్ స్కూల్ చైర్మన్ జి. దేవదానం ఆధ్వర్యంలో, కరస్పాండెంట్ జి. హెబ్సిబా రాణి సారాధ్యంలో ఆటలు పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పద్మశ్రీ హై స్కూల్ కరస్పాండెంట్, మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ఎంఎ అధ్యక్షుడు జె. నాగరాజు, సాయి వాణి గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్, ఘట్కేసర్ టిఆర్ఎస్ఎంఎ అధ్యక్షుడు పి. అంజన్ రెడ్డి, న్యూ విజన్ స్కూల్ కరస్పాండెంట్, టిఆర్ఎస్ఎంఎ ప్రధాన కార్యదర్శి ఎన్. కృష్ణమూర్తి, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కరస్పాండెంట్, టిఆర్ఎస్ఎంఎ కోశాధికారి రాజశేఖర్, సాయి గురుకుల్ స్కూల్ కరస్పాండెంట్, టిఆర్ఎస్ఎంఎ సంయుక్త కార్యదర్శి కరీముల్లా జబీర్ షేక్ మరియు గ్రీన్ ఫీల్డ్ స్కూల్ కరస్పాండెంట్, టిఆర్ఎస్ఎంఎ సలహాదారు పిఎల్ఎన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పిల్లలకు చదువుతోపాటు, ఆటల్లో అవగాహన కలిగే విధంగా, మానసిక ఒత్తిడి నుండి దూరం చేయడానికి, ఈ యొక్క పోటీని నిర్వహించిన సెయింట్ పాల్ స్కూల్ యాజమాన్యాం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు, వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఆటల పోటీల్లో ఘట్కేసర్ ఉమ్మడి మండలం నుండి 10 పారశాలల నుండి విద్యార్థిని, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఈరోజుల్లో కార్పొరేట్ పారశాలల్లో చదువు మీద పిల్లలు, మానసిక ఒత్తిళ్లకు గురవుతున్న రోజుల్లో ఇలాంటి ఆలోచనలతో ముందుకు వచ్చి, ఈ పోటీలు నిర్వహిస్తున్న వారికి ధన్యవాదాలు తెలుపుతూ... ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఉమ్మడి మండలం నుండి పలు స్కూల్ల అధ్యాపకులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మందుల సామేలు



నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 28) నాగారం మండలానికి చెందిన దున్నపోతుల లక్ష్మయ్య- మంగమ్మల కుమారుడు జయంత్- ఝాన్సీల వివాహం బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య,మండల నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వెహికల్ చెకింగ్ లో పాల్గొన్న ఎస్ఐ శేఖర్



ఘట్కేసర్ ఆగస్టు 28 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జనరల్ వెహికల్ చెకింగ్ లో భాగంగా ఎస్సై శేఖర్ మరియు సిబ్బంది వాహనాలు తనిఖీ చేయడం జరిగింది. ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనం యొక్క నెంబర్ ప్లేట్ సరిగ్గా ఉండాలని, డ్రంకన్ డ్రైవ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, పాటించని యెడల వారిపై జరిమానులతో పాటు ఎవరైనా వ్యక్తులు నెంబర్ ప్లేట్ లేకుండా గానీ, ఇర్రెగ్యులర్ నెంబర్ ప్లేట్ ఉన్న గాని, వారిపై కొత్త చట్టం బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి ప్రాసిక్యూట్ చేయడం జరుగుతుంది కావున వాహనదారులందరూ సహకరించలని అన్నారు.

## గవర్నర్ కు ఘన స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య , స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి హనుమకొండ పర్యటనలో భాగంగా వరంగల్ %చీఖ% చేరుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు

## సినిమా



# మరో 100 రోజుల్లో అల్లు అర్జున్ పుష్ప 2 రిలీజ్..



అల్లు అర్జున్ హీరోగా సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'పుష్ప2 :ది రూల్'. మూడేళ్ల క్రితం ఇదే కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ పుష్పకు ఇది సీక్వెల్. ప్రస్తుతం పుష్ప 2 మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఆగస్టు 15న గ్రాండ్ గా రిలీజ్ కావాల్సిన ఈ క్రేజీ మూవీ కొన్ని కారణాలతో డిసెంబర్ 6కు వాయిదా పడింది. తాజాగా ఈ మూవీ రిలీజ్‌కు సంబంధించిన కౌంట్‌డౌన్ మొదలైంది. మరో 100 రోజుల్లో ఈ మోస్ట్ అవైటెడ్ మూవీ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ తాజాగా చిత్రబృందం ఒక పవర్ ఫుల్ పోస్టర్ షేర్ చేసింది. "మరో వంద రోజుల్లో అతడి రూల్ చూడనున్నారు. అద్భుతమైన అనుభూతిని పొందేందుకు రెడీగా ఉండండి" అని పుష్ప 2 టీమ్ పేర్కొంది. ప్రస్తుతం ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ముఖ్యంగా ఇందులో బన్నీ లుక్ హైలెట్ గా నిలిచింది. దీనిపై అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'వెయిటింగ్' అంటూ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాగా పుష్ప 2కు సంబంధించి ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, సాంగ్స్, గ్లింప్స్ అభిమానులను ఉర్రూతలూగించాయి. ముఖ్యంగా సాంగ్స్ యూట్యూబ్ లో చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి.పుష్ప 2 లో రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సీక్వెల్ లో ఆమె పాత్ర మరింత పవర్ ఫుల్ గా ఉండనుందని తెలుస్తోంది. అలాగే భన్వర్ సింగ్ షెకావత్ వర్సెస్ పుష్పరాజ్ మధ్య నడిచే యాక్షన్ డ్రామా మరో లెవెల్ లో ఉంటుందని టాక్. ఈ సినిమాలో ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ, జగదీశ్ ప్రతాప్, ధనుంజయ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చారు. కాగా మొదటి పార్ట్ కంటే మించి ఉండేలా సుమారు రూ. 500 కోట్లతో ఈ సినిమాను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు మైత్రీ మూవీ మేకర్స్ . త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని అప్ డేట్స్ రానున్నాయి.

# పాక్‌లో విజృంభిస్తున్న ప్రాణాంతక వైరస్..




చైనా నుంచి వచ్చిన కరోనా వైరస్ ప్రపంచాన్నే గడగడలాడించింది. ఇప్పుడు పాకిస్థాన్ నుంచి భయానక వార్తలు వస్తున్నాయి. ప్రపంచంలోని అత్యంత ప్రాణాంతక వ్యాధులలో ఒకటైన క్రిమియన్-కాంగో హెమరేజిక్ ఫీవర్ (%జజఎఖీ%) కేసు వెలుగులోకి వచ్చింది. ఐ బ్లీడింగ్ వైరస్ సోకిన 14ఏళ్ల బాలుడి కళ్ల నుంచి రక్తం కారుతున్నట్టుగా సమాచారం అందింది. ప్రస్తుతం ఆ బాలునికి వైద్యులు చికిత్స అందిస్తున్నట్టుగా తెలిసింది.. పాకిస్తాన్‌లో వ్యాప్తి చెందుతున్న ఈ వ్యాధి నుండి ఇప్పుడు భారతీయుల్ని కూడా భయపెడుతోంది. ఎందుకంటే వైరస్ అంటువ్యాధి. ఒకరి నుంచి మరొకరికి సులువుగా వ్యాపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. %ఔనూ% ప్రకారం, ఐ బ్లీడింగ్ వైరస్ లేదా క్రిమియన్ కాంగో హెమరేజ్ ఫీవర్ నివారించడం, చికిత్స చేయడం కష్టం అంటున్నారు. ఇది తీవ్రమైన వైరల్ వ్యాధి. ఇది ప్రధానంగా పేలు ద్వారా వ్యాపించే సంక్రమణ ప్రాణాంతకమైనది క్రిమియన్-కాంగో హెమరేజిక్ ఫీవర్ వైరస్ (%జజఎఖీఎ%) వల్ల వస్తుంది.కంటి రక్తస్రావం వైరస్ అనేది 1944లో క్రిమియన్ ద్వీపకల్పంలో పుట్టింది. 1956లో కాంగో బేసిన్‌లో వ్యాధికి సంబంధించిన ఇతర కేసులు కనిపించాయి. క్రిమియన్ కాంగో హెమరేజ్ ఫీవర్ ఉన్నవారిలో 80శాతం మంది ఎటువంటి లక్షణాలను అనుభవించరు. %జజఎఖీ% వైరస్ తల్లి నుండి పిండానికి, ఆసుపత్రులలో, తల్లి నుండి పిండానికి, అనారోగ్యంతో ఉన్న వ్యక్తితో దగ్గర ఉన్నవారికి, అలాగే పేలు కాటు ద్వారా వ్యాపిస్తుంది.%జజఎఖీ% వైరస్ సోకినప్పుడు ఒక వ్యక్తి తేలికపాటి నుండి తీవ్రమైన లక్షణాలను అనుభవిస్తారు.. వైరస్ సోకిన జంతువులలో 12 రోజుల పాటు సజీవంగా ఉంటుంది. కానీ అవి ఎలాంటి లక్షణాలను చూపించవు. ఒక వ్యక్తి సోకినట్లయితే, ఈ క్రింది లక్షణాలు కనిపించవచ్చు.

%జజఎఖీ% వైరస్ కారణంగా సడెన్ వచ్చే జ్వరం, తీవ్రమైన కండరాల నొప్పి, ఉన్నట్టుండి కళ్లు తిరగడం, మెడ నొప్పి, వెన్నునొప్పి, తలనొప్పి, కళ్ళు నొప్పి, ఫోటోఫోబియా వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి ముదిరే కొద్దీ, తీవ్రమైన రక్తస్రావం, అవయవ వైఫల్యం, కాంతి సున్నితత్వం, వాంతులు వంటివి ఉ ంటాయి. కొన్ని సందర్భాల్లో మరణానికి కారణమవుతుంది.


జజఎఖీ% అనే ప్రాణాంతక వ్యాధికి ఇంకా చికిత్స లేదా వ్యాక్సిన్ గానీ అందుబాటులో లేదు. జబ్బుపడిన వ్యక్తులను వేరుచేసి వ్యాధి లక్షణాలను తగ్గిస్తారు. %జజఎఖీ% ఉన్నవారిలో 50శాతం మంది మరణిస్తున్నట్టుగా ఆరోగ్య శాఖ వెల్లడించింది. వ్యాధులకు దూరంగా ఉండాలంటే వ్యాధి నివారణ ఒక్కటే మార్గం. వ్యాధి సోకిన వ్యక్తికి దూరంగా ఉండటం, సోకిన దేశం లేదా ప్రదేశానికి వెళ్లకుండా ఉండటం ద్వారా వ్యాధిని నివారించవచ్చు.

# అద్భుతమైన పోస్టల్ సేవింగ్స్ స్కీమ్..



ప్రతి వ్యక్తికి పొదుపు తప్పనిసరి. మీకు పొదుపు లేకపోతే మీరు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటారు. అందుకే ప్రజలు పొదుపు గొప్పతనాన్ని గ్రహించి పొదుపు చేయడం ప్రారంభించారు. పొదుపు ఎంత ముఖ్యమో సురక్షిత పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టడం కూడా అంతే ముఖ్యం. ఇందుకోసం ప్రభుత్వం పలు పొదుపు పథకాలను అమలు చేస్తోంది. వాటిలో ప్రధానమైనది పోస్టల్ సేవింగ్స్ పథకాలు. పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం వివిధ పొదుపు పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకాలు సురక్షితంగా ఉండటమే కాకుండా మంచి రాబడిని పొందడంలో కూడా సహాయపడతాయి. అందుకే చాలా మంది వ్యక్తులు ఈ పథకాలలో పెట్టుబడి పెడతారు. ఈ సందర్భంలో అటువంటి పోస్టల్ పొదుపు పథకాన్ని వివరంగా చూద్దాం.ఈ పథకం ప్రభుత్వం అమలు చేస్తున్న గొప్ప పొదుపు పథకం. మీరు ఈ పథకంలో కనీసం రూ.1,000 నుండి డిపాజిట్ చేయవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి ఒక్కో వ్యక్తి గరిష్ట పరిమితి రూ. 9 లక్షలు. ఇది ఉమ్మడి ఖాతా అయితే మీరు రూ.15 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ఈ పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ ప్లాన్ ప్రస్తుతం 7.4% వడ్డీని అందిస్తోంది. మీరు ఈ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేస్తే వచ్చే 5 సంవత్సరాల పాటు పెట్టుబడి మొత్తంపై మీకు వడ్డీ లభిస్తుంది. ఒక్కసారి ఇన్వెస్ట్ చేసిన తర్వాత ఎలాంటి పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేదు. సెక్షన్ 80%జ% కింద పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ పథకం సంవత్సరానికి రూ. 1.50 లక్షల వరకు పన్ను ప్రయోజనాలను అందిస్తుంది. నెల నెలా పెట్టుబడి పెట్టలేని వారికి ఈ ప్లాన్ అనువైనది. ఉదాహరణకు మీరు ఈ పథకంలో రూ.8,00,000 పెట్టుబడి పెట్టారని అనుకుందాం. సరిగ్గా 5 సంవత్సరాల తర్వాత మీకు నెలకు రూ.4,933 చెల్లించబడుతుంది. అంటే మీరు ఈ పథకం వడ్డీ నుండి వచ్చే 5 సంవత్సరాల వరకు ఆదాయాన్ని పొందుతారు.

# ఏజీఎంకు ముందు భారీ నష్టాన్ని చవి చూసిన ముఖేష్ అంబానీ



దేశంలోని అతిపెద్ద కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ గురువారం మధ్యాహ్నం 2 గంటలకు 35 లక్షల మంది పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అయితే అంతకు ముందు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సమయంలో ముఖేష్ అంబానీ కంపెనీ రూ.10 వేల కోట్లకు పైగా నష్టాన్ని చవిచూసింది. బుధవారం కంపెనీ షేర్లలో 0.50 శాతం క్షీణత కనిపించింది. దీని ప్రభావం కంపెనీ మార్కెట్ క్యాప్‌పై కూడా కనిపించింది. అయితే గతేడాది ఏజీఎం నుంచి ఇప్పటి వరకు కంపెనీ షేర్లు 22 శాతం పెరిగాయి. బుధవారం %ూ+వీ%కి ముందు రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్‌హోల్డర్లలో ఎలాంటి గణాంకాలు కనిపిస్తున్నాయో తెలుసుకుందాం.కంపెనీ షేర్లలో పతనం:రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో బుధవారం స్వల్ప క్షీణత ఉంది. బిఎస్ఇ డేటా ప్రకారం, ట్రేడింగ్ సెషన్‌లో రిలయన్స్ షేర్లు 0.50 శాతం పడిపోయి రూ.2985.35కి చేరుకున్నాయి. అయితే మధ్యాహ్నం మార్కెట్ ముగిసే 15 నిమిషాల ముందు కంపెనీ షేర్లు 0.25 శాతం క్షీణతతో రూ.2993.05 వద్ద ట్రేడవుతున్నాయి. అయితే, ఒక రోజు ముందు కంపెనీ షేర్లు రూ.3000.45 వద్ద ముగిశాయి. ఆగస్టు 8న కంపెనీ షేర్లు రికార్డు స్థాయిలో రూ.3,217.90కి చేరాయి.ఒక్క ఏడాదిలో 22 శాతానికి పైగా పెరిగింది

గత సంవత్సరం అంటే 2023లో కంపెనీ ఏజీఎం ఆగస్టు 28న జరిగింది. మార్కెట్ ముగిసిన తర్వాత కంపెనీ షేరు రూ.2,442.55 వద్ద ఉంది. ఇందులో ఇప్పటి వరకు 22 శాతానికి పైగా వృద్ధి కనిపించింది. విశేషమేమిటంటే కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.3.50 లక్షల కోట్లకు పైగా పెరిగింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రిలయన్స్ షేర్లు 3500 రూపాయలకు చేరుకోవచ్చు.

10 వేల కోట్ల మేర కంపెనీ నష్టపోయింది బుధవారం నాటి షేర్ల పతనం కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ భారీగా క్షీణించింది. ట్రేడింగ్‌లో కంపెనీ మార్కెట్ క్యాప్‌లో రూ.10 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. డేటా ప్రకారం.. స్టాక్ మార్కెట్ ఒక రోజు క్రితం ముగిసినప్పుడు కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.20,29,540.61 కోట్లుగా ఉంది. ఇది ట్రేడింగ్ సెషన్‌లో రూ.20,19,326.79 కోట్లకు తగ్గింది. అంటే ట్రేడింగ్‌లో కంపెనీ రూ.10,213.82 కోట్ల నష్టాన్ని చవిచూసింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..